క్లుప్తంగా

ఐపీఎల్ కమిటీ ఎన్నిక

హుజూర్‌నగర్ : ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) హుజూర్‌నగర్ కమిటీని పట్టణంలో శుక్రవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా సాముల రామిరెడ్డి, అధ్యక్షుడిగా మామిడి వెంకయ్య, ఉపాధ్యక్షుడిగా చక్రాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా చెనగాని యాదగిరి, సహాయ కార్యదర్శిగా సైదా హుస్సేన్, కోశాధికారిగా ధూళిపాల శ్రీనివాస రావు, గౌరవ సలహాదారుడిగా నట్టే సత్య నారాయణ, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

మద్యం అధిక ధరలను అరికట్టాలని వినతి

హుజూర్‌నగర్ : నియోజకవర్గంలో మద్యం అధిక ధరలను అరికట్టాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ దగ్గుపాటి బాబురావు కోరారు. ఈమేరకు శుక్రవారం హుజూర్‌నగర్‌లోని ఎక్సైజ్ సీఐ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైన్స్‌లలో, బెల్టు దుకాణలలో ఒక్కో బాటిల్‌పై రూ.15 అధికంగా వసూలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నరసింహారావు, బెంజి, రాములు, దయాకర్, పున్నయ్య, ఇరిమియా, కళ్యాణ్, అరుణ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ తనిఖీ

నడిగూడెం : మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్‌ను శుక్రవారం మండల విద్యాధికారి బి.ఉపేందర్‌రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనంతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌లను పరిశీలించారు. ఆయన వెంట పాఠశాల ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి, సీఆర్‌పీ నాగార్జున ఉన్నారు.

పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

గరిడేపల్లి : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల విద్యాధికారి చత్రునాయక్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించి విద్యార్థులకు వడ్డించారు. కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల ప్రత్యేక అధికారి శైలజ, సీఆర్పీలు రామకృష్ణ, అశోక్‌కుమార్, సీఆర్‌టీలు కల్పన, రమ, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు చేయించుకోవాలి

చిలుకూరు : రైతులు భూసార పరీక్షలు చేయించుకొని, అందుకు అనుగుణంగా ఎరువులు వినియోగించాలని మండల వ్యవసాయ అధికారి శ్రీధర్ అన్నారు. శుక్రవారం చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామంలో వ్యవసాయ భూముల్లో మట్టి నమునాలను వ్యవసాయ అధికారులు సేకరించారు. రైతులు మట్టి నమూనాలను వ్యవసాయ శాఖ కార్యాలయంలో అందజేస్తే ఉచితంగా పరీక్షలు నిర్వహించి భూసార లోపాలు తెలియజేస్తామన్నారు. ఏఈఓ చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య విద్యార్థులకు ఉచిత హాస్టల్ సౌకర్యం


మాట్లాడుతున్న మాశెట్టి అనంతరాములు

మఠంపల్లి : బీటెక్ చదివే ఆర్యవైశ్య విద్యార్థులకు హైదరాబాద్‌లోని కాచిగూడలో గల ఆర్యవైశ్య హాస్టల్‌లో ఉచిత సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తానని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మాశెట్టి అనంతరాములు అన్నారు. శుక్రవారం మండలంలోని అల్లీపురంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు కండె వెంకటేశ్వర్లు మామిడి తోటలో నిర్వహించిన ఆర్యవైశ్యుల కార్తీక వన సమారాధనలో ఆయన మాట్లాడారు. ముందుగా ఆర్యవైశ్యులు, మహిళలు సత్యనారాయణస్వామి వ్రతం, శివునికి రుద్రాభిషేకం నిర్వహించారు. కండె వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగేశ్వరరావు, రవి, రాధాకృష్ణ మూర్తి, కాంతారావు, ఆంజనేయులు, సత్యనారాయణ, వంగవేటి చిన్నరామారావు, వేణుగోపాలరావు, సంధ్యారాణి, శ్యామల, స్వాతి, వాసవి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

దిర్శించర్ల విద్యార్థులకు ద్వితీయ స్థానం


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నేరేడుచర్ల : సూర్యాపేటలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో నేరేడుచర్ల మండలం దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా స్థాయి ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులు డి.ప్రణవి, ఎస్‌కే అస్మా, ఎస్‌కే జయనాభిలను మండల విద్యాధికారి పుట్లూరి సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు. ఉపాధ్యాయులు జి.శ్రీదేవి, వి.శ్రీనివాస్‌రావు, ప్రభాకర్ రెడ్డి, అశోక్‌కుమార్, విజయ్‌కుమార్, నూర్జహన్, శ్రీనివాస్, సైదాబి, శ్రీనివాస్, నెల్సన్ కృష్ణ తదితరులున్నారు.

మూత‘బడి’.. నిరుపయోగం

- విద్యార్థులు లేక ప్రభుత్వ పాఠశాలల భవనాలకు తాళాలు
- వాటిని కమ్యూనిటీ హాళ్లుగా మార్చాలని కోరుతున్న ప్రజలు


నడిగూడెంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం


నడిగూడెంలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాల భవనం

నడిగూడెం : మండలంలో విద్యార్థులు లేక మూతబడిన పలు ప్రభుత్వ పాఠశాలలు అనేక ఏళ్లుగా నిరుపయోగంగా ఉంటున్నాయి. మండల కేంద్రంలోని బస్టాండ్ వెంట ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పూర్తిగా పడిపోవడంతో మూడేళ్ల కిందట మూత పడింది. దీంతో ఇక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయులను డిప్యుటేషన్‌పై ఇతర పాఠశాలలకు బదిలీ చేశారు. అదేవిధంగా స్థానికంగా ఉన్న ఉర్దూ ప్రాథమిక పాఠశాల పరిస్థితి అంతే ఉంది. ఈ పాఠశాల భవనం గత మూడేళ్లుగా నిరుపయోగంగా ఉంటున్నది. ఇక కరివిరాల, చెన్నకేశ్వాపురం గ్రామాల మధ్య ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఐదేళ్లుగా మూతపడి ఉంది. ఇక్కడ విద్యార్థుల సంఖ్య కూడా పూర్తిగా తగ్గడంతో పాఠశాలకు తాళాలు వేశారు. అయితే గతంలో ఈ పాఠశాలలో పని చేసిన పలువురు ఉపాధ్యాయులు పాఠశాల


కరివిరాలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనం

అభివృద్ధికి వందల మొక్కలు నాటగా నేడు అవి వృక్షాలుగా మారాయి. ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఇతర పాఠశాలలకు డిప్యుటేషన్‌పై పంపారు. అలాగే కరివిరాల ఆవాస గ్రామమైన వెంకట్రాంపురంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో కూడా విద్యార్థుల సంఖ్య పూర్తిగా పడిపోవడంతో ఐదేళ్ల క్రితం మూతపడింది.

కమ్యూనిటీ హాల్స్‌గా మార్చాలని..

మండల కేంద్రంతో పాటు కరివిరాల గ్రామంలో మూతపడి నిరుపయోగంగా ఉంటున్న ప్రభుత్వ పాఠశాల పక్కా భవనాలను కమ్యూనిటీ భవనాలకు కేటాయించి ఉపయోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. అందులో నిత్యం దిన పత్రికలు, మాస పత్రికలు వేయించాలని కోరుతున్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలి



కరివిరాలలో గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మూతపడి మూడు సంవత్సరాలైంది. ఈ పాఠశాల పక్కా భవనం బాగుంది. ఈ పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ప్రస్తుతం అనంతగిరి మండలం త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి నడిగూడెం మండలంలో అన్ని గ్రామాలకు వైద్య సిబ్బంది రాలేక ఇబ్బందులు పడుతున్నారు.

– రణబోతు రామిరెడ్డి, కరివిరాల

ఉపయోగంలోకి తీసుకురావాలి



నడిగూడెం మండల కేంద్రంలోని బస్టాండ్ వెంట ఉన్న ప్రాథమిక పాఠశాల, ఉర్దూ ప్రాథమిక పాఠశాలలు మూడేళ్లుగా మూతపడి ఉన్నాయి. దీంతో ఆయా భవనాలు నిరుపయోగంగా ఉంటున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి కమ్యూనిటీ భవనాలుగా మార్చి ఉపయోగంలోకి తీసుకురావాలి.

– బి.థామస్, నడిగూడెం

ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

పాలకవీడు : హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పాలకవీడు మండలంలోని 30 కోట్లతో అలింగపురం నుంచి గరిడేపల్లి వరకు చేపట్టబోయే డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం అలింగాపురం గ్రామంలో ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లోని అన్ని గ్రామపంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని ఆయన దీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సర్పంచ్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కోరారు. నియోజకవర్గంలో పదకొండు నెలల్లో రూ.2 వేల కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు ప్రకటించారు. రాష్ట్రంలోనే హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలుపుతానన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, నాయకులు భూక్యా గోపాల్, మాళోతు మోతీలాల్, ఎన్వీ.సుబ్బారావు, నరసింహారావు, శేషురెడ్డి, జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్లు వ్యాయామం చేయాలి


సన్మానం పొందుతున్న రిటైర్డు ఉద్యోగులు

హుజూర్‌నగర్ : సీనియర్ సిటిజన్లు విధిగా వ్యాయామం చేయాలని ప్రముఖ డాక్టర్ బీఎస్‌జే మనోహర్ సూచించారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల కార్యాలయంలో నిర్వహించిన రిటైర్డు ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుకలలో ఆయన మాట్లాడారు. అనంతరం రిటైర్డు ఉద్యోగులు నారాయణన్ రఘునాథ్, పందిరి నారాయణరెడ్డి, వెంకయ్యను సన్మానించారు. పెన్షనర్ నారపరాజు వెంకటేశ్వరరావు పేద విద్యార్థిని ప్రియాంకకు ల్యాప్‌టాప్ బహూకరించారు. పేద విద్యార్థులు మహంకాళి జగదీష్, నరేష్‌కు ఫీజ్ నిమిత్తం ప్రభుత్వ రిటైర్ ఉద్యోగుల సంఘం తరుపున రూ.3,500 నగదు అందజేశారు. సంఘం అధ్యక్షుడు చెన్నా సోమయ్య, అంకతి అప్పయ్య, దేవదానం, కొప్పుల వీరారెడ్డి, మొయినొద్దీన్, చంద్రశేఖర్, ధర్మారి వెంకటేశ్వర్లు, ఎంఎస్‌ఎన్ రాజు, మూర్తి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పద్మావతి పరామర్శ


లలితమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

మోతె : బీఆర్‌ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి తల్లి కన్మంతరెడ్డి లలితమ్మ మరణించారు. శుక్రవారం మోతె మండలంలోని నామవరం గ్రామంలో ఎమ్మెల్యే పద్మావతి లలితమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శశిధర్‌రెడ్డి, కృష్ణారెడ్డిలను పరామర్శించారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

3న పెన్షనర్ల విజయోత్సవ సభ

కోదాడ : రిటైర్డు ఉద్యోగుల కమ్యూటేషన్ కాలపరిమితి 15 సంవత్సరాల నుంచి 11 సంవత్సరాల 3 నెలలకే పూర్తి అయ్యేలా రిటైర్డు ఉద్యోగుల సంఘం కోర్టుకు వెళ్లి విజయం సాధించిందని, దీనిని పురస్కరించుకొని డిసెంబర్ 3న కోదాడ పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో జరిగే విజయోత్సవ సభలో విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య కోరారు. శుక్రవారం కోదాడ విశ్రాంత ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, వేనేపల్లి శ్రీనివాసరావు, రఘువరప్రసాద్, విద్యాసాగర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు డిగ్రీ కళాశాలల సమస్యలు పరిష్కరించాలి


రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్‌కు బొకే అందజేస్తున్న రమణారెడ్డి

కోదాడ : రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ఆచార్య పురుషోత్తంను కేజీ టూ పీజీ ప్రైవేటు విద్యాసంస్థల మాజీ చైర్మన్ గింజల రమణారెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఉన్నత విద్యామండలిలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జి.శ్రీరాములు, కేపీబీవీ కుమార్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై కళాజాతా

మఠంపల్లి : ప్రజా పాలన, ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మఠంపల్లి మండల కేంద్రంతో పాటు చౌటపల్లి, బక్కమంతులగూడెం తదితర గ్రామాల్లో శుక్రవారం శుక్రవారం తెలంగాణ సాంస్కృతిక సారధి వేముల శ్రావణ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై కళాజాతా ప్రదర్శన నిర్వహించారు. ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, కళాకారులు టీం లీడర్ శ్రవణ్, భిక్షపతి, నాగలక్ష్మి, రాములు, ప్రియాంక, ప్రియదర్శిని, ఇందిరా, కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ప్రతిభ వెలికితీసేందుకే టాలెంట్ టెస్టులు


నడిగూడెంలో విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న మండల విద్యాధికారి ఉపేందర్‌రావు

మోతె : విద్యార్థుల్లో ప్రతిభ వెలికితీసేందుకే టాలెంట్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి కె.గోపాల్‌రావు అన్నారు. శుక్రవారం మోతె మండల కేంద్రంలోని ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం (శ్రీనివాస రామానుజన్ జయంతి) సందర్భంగా మండల స్థాయి గణిత ప్రతిభా పోటీ పరీక్షలు నిర్వహించారు. విజేతలకు ఎంఈఓ బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు శోభాబాయి, దశరథ మెమోరియల్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సురేష్‌కుమార్, ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, సుధీర్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

గణితంపై పట్టుతో విద్యార్థుల సామర్థ్యం మెరుగు

కోదాడ : గణితం సబ్జెక్ట్‌పై పట్టు సాధిస్తే విద్యార్థుల సామర్థ్యాలు మెరుగవుతాయని కోదాడ మండల విద్యాధికారి సలీంషరీఫ్ అన్నారు. శుక్రవారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి గణితం టాలెంట్ టెస్ట్ విజేతలకు ఆయన బహుమతులు అందజేసి మాట్లాడారు. సీహెచ్.రమేష్, జీవని, ధనమూర్తి, పాండురంగాచారి, ఖాజా మియా, శ్రీనివాసరావు, బడుగుల సైదులు, శైలజ, మోతీలాల్, రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

అనంతగిరి : శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా దశరథ మెమోరియల్ సహకారంతో తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. టీఎంఎఫ్ మండల అధ్యక్షుడు లక్ష్మీనరసింహారావు, ప్రధాన కార్యదర్శి ఎం.నిరంజన్‌రెడ్డి, ఆర్‌పీ మండవ ఉపేందర్, గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మునగాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా విద్యార్థులకు గణిత ప్రతిభా పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు ప్రశంసాపత్రాలు, షీల్డ్‌లను మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు అందజేశారు. మండల స్థాయిలో ఎంపిక చేసిన విద్యార్థులను జిల్లా స్థాయికి పంపనున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గణితంపై ఆసక్తి పెంచుకోవాలి

హుజూర్‌నగర్ : విద్యార్థులు గణితం పట్ల ఆసక్తి పెంచుకోవాలని ఎంఈఓ సైదానాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని క్యాంప్ హైస్కూల్‌లో మండల స్థాయి గణిత టాలెంట్ పరీక్ష నిర్వహించారు. విజేతలకు మెమొంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వివిధ పాఠశాల హెచ్‌ఎంలు, గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గణితంపై పట్టుంటే ఉద్యోగం సులభం

చిలుకూరు : గణితం సబ్జెక్ట్‌పై పట్టుంటే ప్రభుత్వ ఉద్యోగం సాధించడం సులభమని ఎంఈఓ గురవయ్య అన్నారు. శుక్రవారం మండల విద్యాధికారి కార్యాలయంలో దశరథ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన గణితం టాలెంట్ టెస్టును ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం కరుణాకర్‌రెడ్డి, గణితం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : గణిత మేధావి రామానుజన్ జయంతి సందర్భంగా నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని పదవ తరగతి విద్యార్థులకు దశరథ మెమోరియల్ ఫౌండేషన్ సహకారంతో తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో గణిత ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మండల గణిత ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు సురేందర్, వెంకటేశ్వర్‌రావు, గణిత ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, అశోక్, లక్ష్మీనర్సింహారావు, ఉపాధ్యాయులు రషీద్ ఖాన్, నర్సింహారావు, బాలు, యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా దశరథ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి గణితం టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. అనంతరం విజేతలకు మండల విద్యాధికారి బి.ఉపేందర్‌రావు బహుమతులు పంపిణీ చేశారు. స్థానిక స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ శ్రీనివాసరావు, దశరథ ఫౌండేషన్ ప్రతినిధి జి.రామదాసు, గణితం ఫోరం మండల బాధ్యులు ప్రకాశ్‌రెడ్డి, శ్రీదేవి పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి


గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం తింటున్న ప్రత్యేక అధికారి సతీష్ కుమార్

నడిగూడెం : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా అటవీశాఖ అధికారి పి.సతీష్ కుమార్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలతో పాటు, కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. కస్తూరిబా గురుకుల పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థులకు అడవులు, అటవీ జంతువుల గురించి డిజిటల్ పాఠాలు బోధించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం తిన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ ఎస్‌డీ.ఇమామ్, కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల ప్రత్యేక అధికారి వెంకటరమణ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

మెప్మా కార్యాలయం ఎదుట ఆర్పీల ధర్నా


ధర్నా చేస్తున్న సమభావన సంఘాల ఆర్‌పీలు

కోదాడ : మున్సిపల్ కమిషనర్ సంతకం ఫోర్జరీ చేసి రూ.10 లక్షలు కాజేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోదాడ మున్సిపాలిటీ పరిధిలో రిసోర్స్ పర్సన్‌గా పని చేస్తున్న 25 మంది శుక్రవారం కోదాడలోని మెప్మా కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 35వ వార్డులో సమభావన సంఘం పేరుతో రుణం తీసుకున్న పత్రాలన్నీ నకిలీవేనని అన్నారు. గతంలో ఆర్‌పీ కాకపోయిన ఆర్‌పీగా వ్యవహరించిన ఒకరు ఈ మొత్తం కుంభకోణానికి బాధ్యురాలని, ఆమెతో పాటు మున్సిపాలిటీకి చెందిన ఒక ప్రజాప్రతినిధి బాధ్యులని వారు ఆరోపించారు. ఆర్‌పీలుగా తాము నిబద్ధతతో పని చేస్తుంటే తమపై బురద జల్లుతున్నారని అన్నారు. దీనిపై ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కోరారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన


మునగాల మోడల్ స్కూల్‌లో భోజనాన్ని పరిశీలిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మునగాల : ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని బీఆర్‌ఎస్ పట్టణ నాయకుడు ఉడుం కృష్ణ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఆయన బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మాట్లాడారు. స్థానిక మోడల్ స్కూల్‌లో పురుగులు పట్టిన బియ్యంతో అన్నం వండుతున్నారని ఆరోపించారు. పౌరసరఫరాల శాఖ మంత్రి సొంత జిల్లాలో మధ్యాహ్న భోజనానికి పురుగుల బియ్యం వినియోగించడం దారుణమన్నారు. బీఆర్‌ఎస్ పట్టణ నాయకులు ఎల్‌పీ.రామయ్య, చీకటి శ్రీనివాస్, వల్లోజు వసంత్‌కుమార్, కుపిరెడ్డి నవీన్‌రెడ్డి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

రామలింగేశ్వరుడికి బిల్వార్చన


గరిడేపల్లి : రామలింగేశ్వర స్వామికి బిల్వార్చన నిర్వహిస్తున్న అర్చకులు


హుజూర్‌నగర్ : స్వామివారికి లక్ష బిల్వార్చన నిర్వహిస్తున్న పూజారి

గరిడేపల్లి : కార్తీక మాస శివరాత్రి సందర్భంగా గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో గల శ్రీపార్వతీ సమేతరామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి శుక్రవారం బిల్వార్చనను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాత సేవ, మహన్యాస పూర్వకంగా ఏకదాశ రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన, విశేష పుష్పార్చన, నవవిధ హారతులు, అమ్మవారికి కుంకుమార్చన, శ్రీలక్ష్మి గణపతి, శ్రీరుద్ర, నవగ్రహ వాస్తు హోమం, పుర్ణాహుతి, నీరాజనం మంత్రపుష్పం, అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పాలెల్లి సూరయ్య, కమిటీ సభ్యులు కీత శ్రీనివాస్, రేఖ సోమయ్య, మైలారిశెట్టి భద్రయ్య పాల్గొన్నారు.

శివుడికి లక్ష బిల్వార్చన

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీపార్వతీ భీమలింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం సహస్ర లింగార్చన, లక్ష బిల్వార్చనను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి మహన్యాస పూర్వక ఏదాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ పూజారులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా మాస శివరాత్రి వేడుకలు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాల స్వామి ఆలయంలో శుక్రవారం మాస శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామి వార్లకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. గోమాతకు పూజలు చేశారు. ఆలయ చైర్మన్ యరగాని గురవయ్యగౌడ్, ఈఓ ఎంపీ లక్ష్మణరావు, అర్చకులు హరీష్‌కుమార్‌చార్యులు, ధర్మకర్తలు, హరీష్‌కుమార్, అంజయ్య, కృష్ణప్రసాద్, సిబ్బంది కిరణ్‌కుమార్ గౌడ్, గోవిందరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి విగ్రహం తొలగింపు


విగ్రహం తొలగించిన ప్రదేశం


వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉంచిన ఆంజనేయస్వామి విగ్రహం

- వేంకటేశ్వరస్వామి ఆలయానికి తరలించిన పోలీసులు, అధికారులు

చిలుకూరు : మండలంలోని రామాపురం గ్రామంలో వైఎస్సార్ విగ్రహం ఎదుట ఏర్పాటు చేసిన ఆంజనేయస్వామి విగ్రహాన్ని గురువారం రాత్రి పోలీసులు తొలగించారు. మూడు రోజుల క్రితం విగ్రహం ఏర్పాటు చేయగా, ఓ వర్గం వారు కావాలనే విగ్రహం పెట్టారని తక్షణమే తొలగించాలని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు, రెవెన్యూ, మండల పరిషత్ అధికారులు గ్రామానికి చేరుకొని ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా విద్యుత్ సరఫరా నిలిపివేసి ఆంజనేయస్వామి విగ్రహాన్ని క్రేన్ సహాయంతో గ్రామంలోని శ్రీవేంకటేశ్వర ఆలయానికి తరలించారు. దీంతో గ్రామంలో విగ్రహం వివాదం ఎట్టకేలకు ముగిసింది. కాగా, పలువురు గ్రామస్తులు ఆలయంలో ఉంచిన ఆంజనేయస్వామి విగ్రహం వద్ద పూజలు చేయగా, మరి కొందరు విగ్రహం తొలగించిన ప్రదేశంలో పూజలు చేశారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోదాడ రూరల్ సీఐ రజితారెడ్డి, చిలుకూరు ఎస్ఐ రాంబాబు బందోబస్తు ఏర్పాటు చేశారు. విగ్రహం ఏర్పాటు చేసిన వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

గ్రంథాలయానికి స్టడీ చైర్లు అందజేత

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ శాఖ గ్రంథాలయంలో చదివి జూనియర్ లెక్చరర్ ఉద్యోగం సాధించిన పట్టణానికి చెందిన కస్తాల రమేష్ శుక్రవారం ఆ గ్రంథాలయానికి రూ.3 వేల విలువ గల స్టడీ చైర్లు అందజేశారు. వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాలల బంద్‌ను జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్ : గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 30న నిర్వహించబోయే ప్రభుత్వ పాఠశాలలు బంద్‌ను జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చందర్‌రావు కోరారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆ సంఘం నాయకులు ఉదయ్, రాఖీ, చరణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

అజ్ఞాత దళ కమాండర్‌ను కోర్టులో హాజరుపర్చాలి

మునగాల : సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, అజ్ఞాత దళ కమాండర్ పూనం రమేష్‌ను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని, వెంటనే కోర్టులో హాజరుపర్చాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సూర్యాపేట జిల్లా నాయకుడు ధారవత్ రవి డిమాండ్ చేశారు. శుక్రవారం మునగాలలో విలేకరులతో ఆయన మాట్లాడారు.

సంక్షిప్త సమాచారం

‘సర్వే సక్రమంగా చేయని ఎన్యుమరేటర్లు’

హుజూర్‌నగర్ : సమగ్ర కుటుంబ సర్వేను కొందరు ఎన్యుమరేటర్లు సక్రమంగా నిర్వహించడం లేనది, అటువంటి వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన ఆర్.మురళి కోరారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇంటింటి సర్వే చేయాల్సిన కొందరు ఎన్యుమరేటర్లు ఒక దగ్గరే కూర్చుని సర్వే ఫారాలు నింపుతున్నారని అన్నారు.

ప్రవీణ్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

గరిడేపల్లి : డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై మానవ తారాయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని బీఆర్‌ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ విద్యార్థి నాయకులు పల్లె పంగు నాగరాజు, షేక్ ఇంతియాజ్ పాల్గొన్నారు.

పాస్టర్స్ ఫెలోషిప్ మండల కమిటీ ఎన్నిక

గరిడేపల్లి : మండల కేంద్రంలోని కృపా ప్రార్థన మందిరంలో శుక్రవారం పాస్టర్స్ ఫెలోషిప్ మండల నూతన కమిటీని ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు సతీష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఎం.రాజు, ఉపాధ్యక్షుడిగా ఎల్. జాన్‌వెస్లీ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లాజర్, సెక్రటరీగా యోహాన్, ట్రెజరర్‌గా జోసెఫ్, గౌరవ సలహాదారులుగా కేజే ఉదయ్‌బాబు, మోజెస్‌పాల్, సీహెచ్.ఐజాక్‌న్యూటన్, గిద్యోనులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో కార్తీక మాసం పూజలు

చిలుకూరు : మండలంలోని నారాయణపురం గ్రామంలో గల శివాలయంలో కార్తీక మాసం సందర్భంగా శుక్రవారం మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమలంలో భక్తులు పాల్గొన్నారు.

మాలధారులకు అన్నదానం

మునగాల : మండల కేంద్రం శివారులోని శ్రీహరిహరసుత అయ్యప్ప ఆలయం ఆవరణలో ఉన్న అన్నప్రసాద వితరణ కేంద్రంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం కొనసాగుతోంది. శుక్రవారం దాతల సహకారంతో అన్నదానం చేసినట్లు ఆలయ చైర్మన్ తడకమళ్ల శ్రీనివాసాచారి గురుస్వామి తెలిపారు. కార్యక్రమంలో గురుస్వాములు సురేష్, ఈదారావు, మహేష్, నవీన్, మాలధారులు పాల్గొన్నారు.